# క్రైస్తవ సంఘము

## 258 సంఘము

రా - మధ్యమావతి                                        తా - ఆది

యెహోవ పురి పునాది - యిల - మహా స్థిరంబైనది

1. మహా సీయోను గుమ్మములు - అవి - యెహోవాకు నతిప్రియములు = ఇఁక - నిహ జను లెల్లరు గొనియాడి - నిను - బహు కీర్తింతురు పట్టణమా ॥యెహోవా॥

2. భూమిలో సర్వజనాంగముల్ - తమ - నామము లచ్చుట వ్రాయన్ = ఆ - స్వామి యెహోవా వారిన్ - అట - జన్మించిరి యని వ్రాయన్ ॥యెహోవా॥

3. పాటలు పాడి జనాంగమా - తమ - యూటలు నీ కడ గలవే = యని స్తుతియింతురు నిను స్తుతిపాత్రా - యిఁక - భజియింతురు నిను నిజభక్తిన్ ॥యెహోవా॥

4. ఇది క్రైస్తవ సంఘంబే - కడు - శుభముల నిచ్చు స్థలంబే = ధర-బుధు లేసుని నిటఁ గనుచు - నతి-ముదమును బొందుట నిజమే ॥యెహోవా॥

5. జనః కుమా రాత్మకును - నిఁక - ఘనమహిమలు గల్గునుగాక = ఆ - దిని నుండిన రీతిని నిపుడు - నిఁక - ననవరతముండును ఆమేన్ ॥యెహోవా॥

- సరెళ్ల సమూయేలు సుబ్బయ్య

## 259 సంఘము క్రీస్తుని దేహము

రా - ఆనందభైరవి          (చాయ: ఓ మా తండ్రి)          తా - ఏక

యేసు దేహమైన సంఘము - ప్రభు క్రీస్తుపై వి-శ్వాస మమరి క్రా లెడు జనము = యేసు ప్రాయశ్చిత్త రక్తము - దోసములను బాపు నంచు - నాసతోడ నమ్మి తమ ప్ర - యాసములను దీర్చుకొన్న ॥యేసు॥



1. స్థాపకుఁడు యెహోవా దేవుఁడు - పాపులను గావ - నోపి సుతునిఁ బంపె కరుణుఁడు = ఈ పవిత్ర సంఘమునకు - దీపము పరిశుద్ధ వేద - మేపుమీఱు శిరసు క్రీస్తు - కాపుకర్త పావనాత్మ ॥యేసు॥

2. వరుఁడు క్రీస్తు యేసునాధుని - మురువంపు వధువై - పరఁగు నహ విశేషఖ్యాతిని = సరిగెపట్టు నారచీర - లరయ నీతి న్యాయము లవి-యురుతరా భరణముల సుం-దరము భక్తి వర్తనంబు ॥యేసు॥

3. తన యమూల్య రక్తముఁ దెచ్చి - యనురక్తుఁ డీమె - కనిశ శుల్క దానమునిచ్చి = ఘనుఁ డగు నా పావనాత్మ - తనకుఁ దోడుజేసి మంచి - పని తనమున నీమె కొక్క - భవనముఁ గట్టంగఁ బోయె ॥యేసు॥

4. మరణ విజయుఁ డైన వీరుఁడు - మహాభ్రములపై - నరుగుదెంచు మహిమ శూరుఁడు = నిరతప్రేమ కాముఁ డీమె - కరముబట్టి పెండ్లి యాడఁ - ద్వరగ వచ్చుఁ గాన భక్తి - పెరుగ బ్రతుకు టుత్తమంబు ॥యేసు॥

-పట్టాభి ప్రసంగి

## 260 సంఘీభావము బలము

దావీదు కీర్తన 133

రా - కమాసు          (చాయ: కొనియాడతరమే)          తా - ఆది

ఎల్ల సోదరు లైక్యత - వసియించుట - యెంత మేలు మనోహరము ॥ఎల్ల॥

1. ధరణిలో నహరోను - తలనుండి దిగ జారు = పరిమళ తైలంబు - వలె నద్ది తనరారు ॥ఎల్ల॥

2. వెలయు సీయోను కొం - డల పైకి దిగి వచ్చు = నల హెర్మోను మంచు వలె నద్ది చెల్వారు ॥ఎల్ల॥

3. తరంతరం బాశీర్వా - దము నిత్య జీవంబు = స్థిరముగా నందుండ - సెల విడెను దేవుండు ॥ఎల్ల॥

4. జనక తన యాత్మకును - ఘన మహిమ మగుఁగాక = మును పిప్పుడున్ యుగ - ముల కగును గా కామేన్ ॥ఎల్ల॥

- మల్లెల దావీదు